ఏబీ బర్ధన్‌కు నివాళి

ఖలీల్‌వాడి, జనవరి 2: నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం కార్మిక, కమ్యూనిస్టు నాయకుడు ఏబీ బర్ధన్ 7వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రజా పోరాటాలను గుర్తుచేసుకున్నారు. సీపీఐ నాయకులు రాజన్న, రంజిత్, హన్మాండ్లు, ఆనంద్, బాలు పాల్గొన్నారు.

7న డీటీయూ ఆవిర్భావ సభ

ఖలీల్‌వాడి, జనవరి 2: హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో ఉన్న ఎస్‌వీకే కన్వెన్షన్ హాల్‌లో ఈ నెల 7న ధర్మ టీచర్స్ యూనియన్ ఆవిర్భావ సభ నిర్వహించనున్నట్లు యూనియన్ ప్రతినిధి చంద్రశేఖర్ తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సన్నాహక కమిటీ సభ్యులు సభకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఆవిర్భావ సభకు ఉపాధ్యాయులు, మేధావులు తరలిరావాలని కోరారు. సన్నాహక కమిటీ సభ్యులు సుదర్శన్, రాజు, జి.సాయినాథ్ పాల్గొన్నారు.

డ్రాపౌట్ విద్యార్థుల గుర్తింపు

ఖలీల్‌వాడి, జనవరి 2 : నగర పరధిలోని గూపన్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌కు కొంత కాలంగా గైర్హాజరవుతున్న విద్యార్థుల ఇంటికి ఉపాధ్యాయులు మంగళవారం వెళ్లి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతిరోజూ బడికి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర సభ్యుడు కిష్టారెడ్డి, రామ్‌లక్ష్మణ్ పాల్గొన్నారు.

టీయూ సమస్యలు పరిష్కరించాలి

ఇందల్వాయి, జనవరి 2 : డిచ్‌పల్లి మండల కేంద్రంలోని టీయూలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తరగతులను మంగళవారం బహిష్కరించి రిజిస్ట్రార్ యాదగిరికి సమస్యలను విన్నవించారు. విద్యార్థుల డిమాండ్లు విన్న రిజిస్ట్రార్.. త్వరలోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. హామీలు నెరవేర్చకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ, రాష్ట్ర బాధ్యుడు నాగరాజు హెచ్చరించారు. టీయూకు రెగ్యులర్ వీసీని నియమించి యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు.

జక్రాన్‌పల్లి మండలం కేశ్‌పల్లిలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న డీపీవో జయసుధ

ప్రజాపాలన దరఖాస్తుల వెల్లువ

గ్రామ సభలను పర్యవేక్షించిన జిల్లా అధికారులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన గ్రామసభలు కొనసాగుతున్నాయి. జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ, బ్రాహ్మణ్‌పల్లి, కేశ్‌పల్లి, మనోహరబాద్ గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ప్రత్యేకాధికారి తిరుమల ప్రసాద్‌రావు, ఖలీమ్ ఆధ్వర్యంలో దరఖాస్తులను స్వీకరించారు. కేశ్‌పల్లిలో దరఖాస్తుల స్వీకరణను డీపీవో జయసుధ పరిశీలించారు. ధర్పల్లి మండలం దుబ్బాక, రేకులపల్లి, నడిమితండా, కోటాన్‌పల్లి గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని కొత్తపేట, మల్కాపూర్ తండా, రాంనగర్, తిర్మన్‌పల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాలు కొనసాగాయి. కొత్తపేట, మల్కాపూర్ తండాల్లో సభల నిర్వహణ తీరును ఎంపీడీవో మల్లేశ్ పరిశీలించారు. డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాల్లోని నల్లవెల్లి, స్టేషన్ తండా, గౌరారం, కృష్ణ తండా, సుద్దపల్లి, సాంపల్లి తదితర గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించగా, ఎంపీడీవోలు రాములునాయక్, గోపీబాబు పర్యవేక్షించారు. గన్నారం గ్రామంలో బుధవారం నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొంటారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్ తెలిపారు.

భీమ్‌గల్ మండల కేంద్రంతోపాటు బడా భీమ్‌గల్, చేంగల్, ఎంజీ తండా, రూప్లాతండాలో ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. మోర్తాడ్ మండల కేంద్రంతోపాటు గాండ్లపేట్ గ్రామంలో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను జడ్పీ సీఈవో గోవింద్ పరిశీలించారు. దరఖాస్తులను ఈనెల 6 వరకు స్వీకరించాలని అధికారులకు సూచించారు. మాక్లూర్ మండలంలోని చిన్నాపూర్, అడవి మామిడిపల్లి గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభలను ఆర్డీవో వినోద్‌కుమార్ పరిశీలించారు. ఏర్గట్ల మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాలను ఎంపీడీవో కర్నె రాజేశ్ ఎంపీవో శివచరణ్‌తో కలిసి పరిశీలించారు. సాలూరా మండలం ఖాజాపూర్, బోధన్ మండలం ఎరాజ్‌పల్లి గ్రామంలోని ప్రజాపాలన కార్యక్రమాన్ని తహసీల్దార్ మల్లయ్య ప్రారంభించారు.

శిక్షణ శిబిరానికి బయల్దేరి వెళ్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

సాహస శిక్షణ శిబిరానికి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

ఇందల్వాయి, జనవరి 2 : హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ధర్మశాలలో నేటి నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ సాహస శిక్షణా శిబిరానికి టీయూ పరిధిలోని ఉమ్మడి జిల్లాకు చెందిన పది మంది విద్యార్థులు మంగళవారం బయల్దేరి వెళ్లినట్లు టీయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య రవీందర్‌రెడ్డి తెలిపారు. వీరికి కాంటింజెంట్ లీడర్‌గా కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన డాక్టర్ శారద వ్యవహరిస్తున్నారు. రాక్ క్లైంబింగ్, ట్రెక్కింగ్, వాటర్ స్పోర్ట్స్ తదితర అంశాల్లో శిక్షణ పొందడంతోపాటు ప్రతిరోజూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొంటారు. శిబిరానికి వెళ్లిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లను రిజిస్ట్రార్ యాదగిరి అభినందించారు.

జాతీయ యువజనోత్సవాలకు ఇద్దరు ఎంపిక

ఇందల్వాయి, జనవరి 2 : మహారాష్ట్రలోని నాసిక్‌లో ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్న 27వ జాతీయ యవజనోత్సవాలకు టీయూ పరిధిలోని వలంటీర్లు టి.శరణ్య (నిశిత కళాశాల), వి.రేవంత్‌చారి (గిరిరాజ్ కళాశాల) ఎంపికైనట్లు సమన్వయకర్త ఆచార్య రవీందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మిగిలిన యూనివర్సిటీ వలంటీర్లతో కలిసి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తారు. యువజనోత్సవాల్లో ప్రధానంగా వివిధ సంస్కృతుల కళా ప్రదర్శనలు ఉండనున్నాయి. ఎంపికైన విద్యార్థులను రిజిస్ట్రార్ యాదగిరి అభినందించారు.

7న పూలే, కాన్షీరాం విగ్రహాల ఆవిష్కరణ

నిజామాబాద్ రూరల్, జనవరి 2 : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన మహాత్మా జ్యోతిబా పూలే, కాన్షీరాం విగ్రహాలను ఈ నెల 7న ఆవిష్కరించనున్నట్లు అంబేడ్కర్ యువజన సంఘం, పూలే, కాన్షీరాం విగ్రహావిష్కరణ సంఘం సభ్యులు తెలిపారు. గ్రామంలో విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్‌పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డితోపాటు ప్రముఖులు జెబి.రాజు, నల్ల సూర్యప్రకాశ్, మాస్టర్ జీ, ఎంఏ మాలిక్ హాజరు కానున్నారని తెలిపారు.

ఒట్లపు ఎల్లమ్మ ఆలయ పునఃప్రారంభం

రుద్రూర్, జనవరి 2: మండల కేంద్రంలో పాత ఆలయం స్థానంలో నూతనంగా నిర్మించిన ఒట్లపు ఎల్లమ్మ ఆలయాన్ని మంగళవారం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠాపన, అమ్మవారికి విశేష పూజలు, యజ్ఞం నిర్వహించారు.

చిన్నారులకు వైద్యపరీక్షలు

ధర్పల్లి, జనవరి 2: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో చిన్నారులకు డీసీహెచ్ఎస్ జిల్లా ఆరోగ్య సేవా సమన్వయకర్త శివశంకర్ మంగళవారం వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం చిన్నారులకు పిడియ్రాటిక్ పరీక్షలు అందుబాటులో ఉంటాయని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు శశిధర్, మానిక పాల్గొన్నారు.

దాతల సహకారంతో 20 అదనపు తరగతి గదుల నిర్మాణం

రేపు ప్రారంభించనున్న వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

జక్రాన్‌పల్లి, జనవరి 2 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో దాతల సహకారంతో దాదాపు రూ. మూడు కోట్ల నిధులతో 20 అదనపు తరగతి గదులను నిర్మించారు. వీటిని ఈ నెల 4న ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరు కానున్నారని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. పాఠశాలలో దాతలతో కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రధానంగా గడ్డం పైపుల రాజారెడ్డి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి పెద్ద మొత్తంలో విరాళాలు అందించారని వెల్లడించారు. వారితోపాటు ఇతర దాతలు కూడా సహకరించినట్లు చెప్పారు. ప్రారంభోత్సవానికి రూరల్, ఆర్మూర్, బోధన్ ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతిరెడ్డి, రాకేశ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, కలెక్టర్ హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కం బాలకిషన్, ఎంపీటీసీ గడ్డం రూపాల గంగారెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, దాతలు

జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో జిల్లా విద్యార్థికి గోల్డ్ మెడల్

వర్ని, జనవరి 2: ఫిట్ ఇండియా పసిఫిక్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని చింతల్‌పేట్ తండాకు చెందిన క్రీడాకారుడు బాలగోపాల్ జగదీశ్ ప్రసాద్ గోల్డ్ మెడల్ సాధించాడు. 6వ ఫెడరేషన్ కప్ పోటీల్లో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని మథురలో నిర్వహించిన లాంగ్‌జంప్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం సర్వాపూర్ ఇన్‌స్పైర్ బ్రిడ్జి పాఠశాలలో చదువుతున్న గోపాల్‌ను ఉపాధ్యాయులు, చింతల్‌పేట్ గ్రామస్తులు అభినందించారు.

బంగారు పతకం సాధించిన గోపాల్‌ను అభినందిస్తున్న కోచ్

పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తున్న బీజేపీ నాయకులు

భారత్ సంకల్ప్ యాత్రలో అధికారుల నిలదీత

రుద్రూర్, జనవరి 2: మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్‌ను బీజేపీ నాయకులు నిలదీశారు. కేంద్ర పభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాల్సిన కార్యక్రమంలో ప్రజలకు సమాచారం ఇవ్వకపోవడంపై మండిపడ్డారు. తూతూ మంత్రంగా గ్రామ సభలు నిర్వహించడం ఎంటని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి తప్పిదం జరగకుండా చూస్తామని సర్పంచ్ శేఖర్ సర్దిచెప్పి కార్యక్రమాన్ని కొనసాగించారు.

ఇసుక టిప్పర్‌ను సీజ్‌చేసిన పోలీసులు

రెంజల్, జనవరి2 : మండలంలోని దూపల్లి సమీపంలో అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు రెంజల్ ఎస్సై ఉదయ్‌కుమార్ మంగళవారం తెలిపారు. బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో డంప్ చేసిన ఇసుకను ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి మీదుగా దూపల్లి గ్రామానికి తరలిస్తుండగా తెల్లవారు జామున ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు వివరించారు. ట్రాక్టర్‌ను తహసీల్దార్‌కు అప్పగింజనున్నట్లు తెలిపారు.

దవాఖాన ఆస్తులను రక్షించుకుందాం..

నవీపేట, డిసెంబర్ 2: ప్రభుత్వ ఆస్తులను రక్షించుకుందామని హెల్త్ డెవలప్‌మెంట్ సంఘం(హెచ్‌డీఎస్) ఏకగ్రీవ తీర్మానం చేసింది. మంగళవారం నిర్వహించిన నవీపేట సీహెచ్‌సీ ప్రత్యేక సమావేశానికి ఎంపీపీ సంగెం శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంజన హాజరయ్యారు. దవాఖానకు కేటాయించిన ఐదెకరాల ఆరు గుంటల స్థలాన్ని కొందరు కబ్జా చేసి షెడ్డు నిర్మాణం చేపట్టడంపై ఆందోళన వ్యక్తంచేశారు. దవాఖాన స్థలం చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేద్దామని, అధికారులు సహకరించాలని ఎంపీపీ కోరారు. ఈ సందర్భంగా కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించారు.

నెట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

మాక్లూర్, జనవరి 2: జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు అండర్ -14 విభాగంలో మండలంలోని గుత్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి భార్గవ్ ఎంపికైనట్లు హెచ్ఎం ద్రుపతికుమార్ మంగళవారం తెలిపారు. ఢిల్లీలో ఈ నెల 3 నుంచి 10 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. భార్గవ్‌ను సర్పంచ్ చిన్నయ్య, ఎస్ఎంసీ చైర్మన్ రమేశ్ అభినందించారు.

కొనసాగుతున్న సంత మల్లన్న జాతర

వేల్పూర్, జనవరి 2 : మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో మంగళవారం సంతమల్లన్న ఆలయంలో జాతర సందర్భంగా భక్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామకమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఒగ్గు కళాకారుల ఎల్లమ్మ కథ

కమ్మర్‌పల్లి, జనవరి 2: మండలంలోని బషీరాబాద్ గ్రామంలో మల్లన్న ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం బైరి రాజుకుమార్ ఒగ్గు కళాబృందం వారు ఎల్లమ్మపట్నం వేసి ఎల్లమ్మ కథ చెప్పారు. ఎల్లమ్మకు ఒడి బియ్యం పోశారు.

ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి

బోధన్‌లోని 23వ వార్డులో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా

దూపల్లిలో దరఖాస్తు చేసుకున్న మహిళకు రసీదును అందిస్తున్న అదనపు కలెక్టర్ యాదిరెడ్డి

- కుటుంబానికి చెందిన వివరాలు సమగ్రంగా ఉండాలి
- అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి

బోధన్/రెంజల్, జనవరి 2: ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా అన్నారు. మంగళవారం ఆమె బోధన్, రెంజల్ మండలం సాటాపూర్‌లో ఏర్పాటు చేసిన ఆర్జీల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. శక్కర్‌నగర్‌లోని 23, 3 వార్డుల్లోని కేంద్రాలతో పాటు పలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. దరఖాస్తుఫారాల కొరతలేకుండా చూడాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్‌ను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

సాటాపూర్‌లో..

సాటాపూర్‌లో 'ఫారాల కొరత'పై గత నెల 30 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ చిత్రమిశ్రా సాటాపూర్‌లో కొనసాగుతున్న ప్రజాపాలన నిర్వహణ తీరును మంగళవారం పరిశీలించారు. దరఖాస్తుదారుల అవసరాల మేరకు ఆదనంగా స్టాళ్లను పెంచాలని, దరఖాస్తుల కొరతపై ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శంకర్‌ను ఆదేశించారు.

రేషన్, ఆధార్ జిరాక్స్‌లనే జతచేయాలి

రెంజల్/ ఎడపల్లి, జనవరి 2 : సంక్షేమ పథకాల కోసం రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్‌లను మాత్రమే జతచేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను అదనపు కలెక్టర్ యాదిరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన రెంజల్ మండలంలోని దూపల్లి, బోర్గాం, ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. దరఖాస్తు ఫారాలకు కుటుంబంలోని అందరి జిరాక్స్‌లను జతపర్చడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

యువకుడి ఆత్మహత్య

- వైద్యుడే కారణమంటూ కుటుంబీకుల ఆరోపణ
- మోర్తాడ్ నర్సింగ్‌హోం ఎదుట ఆందోళన

అజేశ్ (ఫైల్)

మోర్తాడ్, జనవరి 2: మోర్తాడ్ శివారులోని వరదకాలువలో పడి నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రానికి చెందిన అజేశ్(26) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అనిల్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. అజేశ్ ఆరేండ్లుగా మోర్తాడ్ నర్సింగ్ హోమ్‌లో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తూ వచ్చాడు. డాక్టర్‌తో డబ్బుల విషయంలో గొడవ జరగడంతో అజేశ్ నర్సింగ్ హోమ్ నుంచి బయటికి వచ్చి రెండునెలల క్రితం సొంతంగా మోర్తాడ్‌లోనే ల్యాబ్ ప్రారంభించాడు. ఈ క్రమంలో నాలుగురోజుల క్రితం అజేశ్ కనిపించడం లేదని అతని స్నేహితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు దర్యాప్తు ప్రారంభించారు. వరదకాలువలో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు విషయం తెలుసుకున్న అజేశ్ కుటుంబీకులు, గ్రామస్తులు మోర్తాడ్ నర్సింగ్‌హోమ్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. డాక్టర్ వేధింపుల కారణంగానే అజేశ్ చనిపోయాడని తమకు న్యాయం చేయాలంటూ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఆందోళనకారులను ఎస్సై అనిల్‌రెడ్డి సముదాయించి పంపించివేశారు. అజేశ్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కొంతకాలంగా డాక్టర్ రవికుమార్, అజేశ్‌కు మధ్య డబ్బుల విషయంలో విభేదాలు రావడంతోనే అజేశ్ ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.

అయోధ్య రాముడి అక్షింతల శోభాయాత్ర

పోతంగల్ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నవీపేట/నిజామాబాద్ కల్చరల్, జనవరి 2: మండలంలోని పోతంగల్‌లో అయోధ్య రాముడి పూజిత అక్షింతల శోభాయాత్ర మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శోభాయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్ రావు, సర్పంచ్ రవీందర్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్ట కాలనీలోని ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో అక్షింతలకు మంగళవారం ప్రత్యేక పూజలు చేసి పలు కాలనీల్లో పంపిణీ చేశారు. పంచ రెడ్డి రాము, అఖిలేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దూపల్లిలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

రెంజల్,జనవరి 2 : మండలంలోని దూపల్లిలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. వీడీసీ ఆధ్వర్యంలో సుమారు రూ. 10లక్షల ఖర్చుతో నల్ల రాతితో తయారు చేసిన 25 గ్రామ దేవతల విగ్రహాలను బుధవారం ప్రతిష్ఠించనున్నట్లు వీడీసీ చైర్మన్ లింగన్న యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నందిపేట్ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు రానున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలను మంగళవారం సీపీ కల్మేశ్వర్ సింగనేవార్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీపీ వెంట డిప్యూటీ పోలీస్ కమిషనర్ జయరాం ఉన్నారు.

- నిజామాబాద్ లీగల్, జనవరి 2

తిమ్మాపూర్‌లో కబడ్డీ, వాలీబాల్ పోటీలు

మోర్తాడ్, జనవరి 2: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను సర్పంచ్ గడ్డం చిన్నారెడ్డి ప్రారంభించారు. గ్రామీణస్థాయి క్రీడాకారుల ప్రతిభను గుర్తించాలన్న ఉద్దేశంతో ఏటా తిమ్మాపూర్‌లో కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామని సర్పంచ్ తెలిపారు. ఈటోర్నమెంట్‌లో 30 కబడ్డీ , 32 వాలీబాల్ జట్లు పాల్గొంటున్నట్లు పీడీ శ్యామ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అస్మాఅజారుద్దీన్, ఉప సర్పంచ్ నవీన్, చంద్రశేఖర్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి పాల్గొన్నారు.

కిసాన్‌నగర్‌లో ఎస్‌బీఐ బ్రాంచ్ ప్రారంభం

బాల్కొండ, జనవరి 2 : మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో ఆధునిక హంగులతో ఏర్పాటుచేసిన ఎస్‌బీఐ బ్రాంచ్‌ను బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్ మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. సొంత భవనంలో సుమారు 60 ఏండ్ల నుంచి లాభాలతో నడుస్తున్న ఈ శాఖను కోటి రూపాయలతో ఆధునీకరించినట్లు తెలిపారు. ఖాతాదారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ జనరల్ మేనేజర్ సూర్యక్రాంతిదాస్, రీజినల్ మేనేజర్ మన్యం శ్రీకాంత్, బ్రాంచ్ మేనేజర్ జి.రాజేశ్, జడ్పీటీసీ దాసరి లావణ్యా వెంకటేశ్, వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్, ముప్కాల్ దవాఖాన వైద్యుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ ఈపీ నారాయణ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం

వేల్పూర్, జనవరి 2: మండలంలోని పచ్చల నడ్కుడ పెద్దమ్మ ఆలయం వద్ద హైమాస్ట్ లైట్లను జడ్పీటీసీ భారతి రాకేశ్ చంద్ర, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్వేతా గంగారెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ ఏలేటి రమేశ్, ఎంపీటీసీలు నోముల గంగారెడ్డి, గుడాల గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చందూర్‌లో..

చందూర్, జనవరి 2 : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లను జడ్పీటీసీ అంబర్‌సింగ్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం రాత్రి ప్రారంభించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చౌట్‌పల్లిలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న పీఆర్టీయూ ప్రతినిధులు

కమ్మర్‌పల్లి, జనవరి 2 : మండలంలోని బషీరాబాద్ ఎస్సీవాడ పాఠశాల ఉపాధ్యాయుడు అయూబ్ అహ్మద్ మృతిచెందగా.. బాధిత కుటుంబానికి పీఆర్టీయూ తరపున లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని చౌట్‌పల్లిలో మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు ఇల్తెపు శంకర్, మండల అధ్యక్షుడు పొద్దుటూరి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అమ్జాద్ సుల్తాన్, ఎంఈవో ఆంధ్రయ్య పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

నందిపేట్, జనవరి 2: మండలంలోని చీంరాజ్‌పల్లి సొసైటీలో నూతన క్యాలెండర్‌ను చైర్మన్ బొంకం చిన్నగంగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. సొసైటీ పరిధిలోని గ్రామ